అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం

08 పేజీలు | గురువారం 15 ఆగస్టు 2024 | www.navatelangana.com

'సీతారామ' కరుణించేనా..?

- వృథా అయిన రైతుల త్యాగం..?
- నియోజకవర్గంలోని భూమాతకు బీటలు
- ప్రాజెక్టు మన ప్రాంతంలో ఉన్న ఎకరాకు పారని నీరు
- నేడు మంత్రులతో ఫేస్ 1 పంప్ హౌస్ ప్రారంభం

▸ మెయిన్ 8లో...




ఆ..ఒక్కటీ అడక్కు

ఒకే రకం పత్తి విత్తనాలపై రైతుల ఆసక్తి



ఎక్కడ ప్రజా సమస్య ఉంటే అక్కడ ఉండే పత్రిక 'నవతెలంగాణ'. అనుదినం జనస్వరమై...ప్రతీ వార్త కథనంలోనూ ప్రజల కోణంలో చూపించిన పత్రిక ఇదీ. ప్రజా సమస్యలను ఏకరువు పెడుతూ ప్రభుత్వాలను కదిలించేలా కథనాలు అనేకం వెలువడుతుండటంతో బూర్జువ పత్రికలకు దీటుగా ఇది నిలుస్తోంది. అవినీతి, అక్రమాలను వెలికి తీస్తోంది. వివక్షతకు తావులేని జర్నలిజాన్ని అందిస్తోంది. గడిచిన ఏడాది కాలంలో 'నవతెలంగాణ' ఎన్నో వార్త కథనాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించింది. ప్రజాసమస్యలకు పరిష్కారం చూపింది. శ్రమజీవులు, పేదల పక్షాన నిలిచే వార్తలను రాసింది. బాధితులకు ఇదో భరోసాగా నిలిచింది. అభివృద్ధి, సంక్షేమాలకు దిక్సూచిలా నిలుస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులకు అభివృద్ధి, సంక్షేమాలపై స్పృహను కలిగించే రీతిలో అనేక కథనాలను 'నవతెలంగాణ' అందించింది. 'నవతెలంగాణ' దినపత్రిక ఏడాది కాలంలో సాగించిన ప్రస్థానంపై ప్రత్యేక కథనం...

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'నవో'త్సవం

అనుదినం జన స్వరం



- ప్రజాకోణం నుంచే వార్తలు
- ప్రజా సమస్యల పరిష్కార సూచిక
- అవినీతి, అక్రమాల వెలికితీత...
- పేదల పక్షాన నిలిచే కథనాలు
- వివక్షతకు తావులేని జర్నలిజం
- ప్రభుత్వానికి దిక్సూచిలా ముందుకు...

రైతుల పక్షాన...

ప్రత్యేకంగా రైతుల పక్షాన నిలుస్తూ అనేక కథనాలను ఏడాది కాలంలో నవతెలంగాణ అందించింది. రైతుబంధు మొదలు నేటి భరోసా వరకు ఆలస్యమైనా...అర్హులకు అందకపోయినా...రుణమాఫీలో నెలకొన్న సమస్యలపైనా...రైతులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలపైనా...ఆ హామీలలో పారదర్శకత లోపించడంపైనా...ఇలా ఎన్నో వార్త కథనాలు 'నవతెలంగాణ'లో ప్రచురితమయ్యాయి. పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెట్లలో మోసాలు, మార్కెట్ ఆదాయానికి గండిపెట్టడం, పంట పెట్టుబడులు, పంటలకు వస్తున్న తెగుళ్లు...శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలపై కథనాలు రాసింది. ఆయిల్‌పామ్ రైతుల ఇబ్బందులను ప్రత్యేకంగా ప్రస్తావించింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విషయంలో రైతులు, డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు విశ్లేషించింది. రుణమాఫీ, రైతుభరోసాలో చిక్కులు, అధికారులు పెడుతున్న కొర్రీలు ఇలా ఎన్నో కథనాలను ప్రచురించింది. కౌలు రైతులు, గొల్లకుర్మలు, మత్స్యకారులు, పశువులకు వస్తున్న వ్యాధులు, పాడిపరిశ్రమలో నెలకొన్న సమస్యలు, బిల్లుల ఆలస్యం ఇలాంటివెన్నో కథనాలుగా రాసి సంబంధిత రైతులకు న్యాయం చేయడంలో 'నవతెలంగాణ' ముందంజలో నిలిచింది.

ప్రజా సమస్యలపై...

ప్రజల పక్షాన నిలిచే అనేక కథనాలను నవతెలంగాణ అందించింది.

▸ మిగతా 7లో...

అనుదినం... జనస్వరం Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 15 గురువారం, ఆగష్టు 2024

నేటి యువత చదవాల్సిన పత్రిక

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మణుగూరు



నవతెలంగాణ దినపత్రికను నేటితరం యువత తప్పనిసరిగా చదవాల్సిన పత్రిక. మానవీయత కోనలో వచ్చే వ్యాసాలు రాజకీయ, ఆర్థిక అంశాలు ఈ దేశానికి దిశ నిర్దిష్ట చేసేటటువంటి ఆర్టికల్స్ ఆలోచింపజేస్తాయి. రేపటి భారతదేశం ఎలా ఉండాలో నవతెలంగాణ పత్రికలో కొట్టొచ్చి నట్టు కనిపిస్తుంది. నేటితరం చదవాల్సిన పత్రికల్లో మొదటి స్థానంలో ఉంటుంది. నవతెలంగాణ తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు.

పోరాడే వారి చేతిలో వజ్రాయుధం 'నవతెలంగాణ'

మాజీ వార్డ్ మెంబర్, సీపీఐ(ఎం) పంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్ బాబు, భద్రాచలం



హక్కుల కోసం పోరాడే శ్రమజీవుల చేతిలో వజ్రాయుధం నవతెలంగాణ దినపత్రిక. అటువంటి పత్రిక తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్న సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, కార్మికులకు పేరుపేరునా విప్లవ శుభాకాంక్షలు. ఆర్థిక ఆటుపోటులను ఎదుర్కొంటూ రాజకీయ ఒత్తిడిలకు తలంచకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్న నవతెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలి. వామపక్ష భావజాలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళుతూ విప్లవ ఆశయంతో పత్రిక ముందుకు సాగాలి.

సమస్త మానవాళి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంది

తెలుగుదేశం మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ వాసిరెడ్డి తిరుపతిరావు, మణుగూరు




నవతెలంగాణ దినపత్రిక భారతదేశంలో సమస్త మానవాళి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంది. ప్రత్యేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఆ దిశగా ప్రజలను పోరాటాల వైపు మళ్ళి ఇస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు నుండి దేశానికి కాపల రాసే జవాన్‌ల వరకు నిర్భయంగా సమస్యలపై వెలుగెత్తి చాటుతుంది. తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా సిబ్బందికి యాజమాన్యానికి శుభాకాంక్షలు.

నిజాలను నిర్భయంగా జనానికి చెప్పడమే నవతెలంగాణ లక్ష్యం

న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఇల్లందు



ప్రజల తరపున నిలిచిన నవతెలంగాణకు వార్షికోసత్సవం సందర్భంగా అభినందనలు. చీకటిని చీల్చివేసి వెలుతురు వెదజల్లి ఉరుములై ఉరుముకుంటూ మెరుపులై మెరుసుకుంటూ మతం గుట్టు విప్పింది. కులం కుళ్ళను చెప్పింది. నిరుద్యోగం, పేదరికం ఎందుకింత పెరిగిపోయెనో గుట్టువిప్పి రాసింది. లంచగొండులను పట్టించి చెండాడింది. నీతిలేని నేతలను నంగనాచి దొంగలను గల్లబట్టి అడిగింది. అక్షరాలనే తూటాలుగా మలిచింది... నిజాలను నిర్భయంగా జనానికి చెప్పడమే లక్ష్యంగా నవతెంలగాణ నిలిచింది. కొన్ని ప్రభుత్వాలు ఎన్నో ఇబ్బందులు పెట్టిన తట్టుకొని కథనాలు రాసింది. పత్రికలు ప్రజా సమస్యలపై నిరంతరం కథనాలు రాయాలి





నిజాలు నిర్భయంగా రాసే పత్రిక

వార్షికోత్సవ శుభాకాంక్షలు

మున్సిపల్ చైర్మెన్ డీవీ, ఇల్లందు

కల్పిత కథలు లేకుండా ఉన్నది ఉన్నట్టుగా నిజాలు నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ. కరోన వైరస్ సంక్షోభంలోనూ ఆర్థిక స్థితులను తట్టుకుని నిలబడి నిబద్ధతగా ప్రజల పత్రికగా కొనసాగడం సంతోషకరం. అన్ని వర్గాల సమస్యలను, లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని మేల్కొలపడంలో ముందువరసలో ఉంది. పత్రిక మరింత ఉన్నతంగా ఎదగాలి. నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు.

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సీఐ ఏ.రాజు వర్మ, చర్ల



నవతెలంగాణ నిర్వాహకులకు, పాత్రికేయులకు, సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. 2015 సంవత్సరంలో స్థాపించబడిన నవతెలంగాణ పత్రిక అంచలంచలుగా ఎదిగి అనుదినం జనస్వరం వినిపిస్తూ అటు ప్రజలకు, ఇటు అధికారులకు మధ్య వారధిగా ఉంటున్న పత్రిక నవతెలంగాణ. నిజాలను నిక్కచ్చిగా రాస్తూ బడుగు, బలహీన వర్గాలకు ఎంతో అండగా ఉండే నవతెలంగాణ పత్రిక మనుముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

నిరుపేదలకు నవతెలంగాణ బాసట

తహసీల్దార్ పి.శ్రీనివాస్, చర్ల



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువస్తున్న నవతెలంగాణ తెలుగు దినపత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు అండదండగా ఉంటూ ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే నవతెలంగాణ పత్రిక నిర్వాహకులకు, పాత్రికేయులకు, సిబ్బందికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. పేద ప్రజల పక్షాన నిలుస్తూ జాతీయ, అంతర్జాతీయ విషయాలను చక్కటి భాషలో ప్రచురిస్తున్న నవతెలంగాణ పత్రికకు అభినందనలు.






నిజాలను నిక్కచ్చిగా రాసే పత్రిక

మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్, ఇల్లందు



పత్రికల పోటీ ప్రపంచంలోనూ నిజాలను నిక్కచ్చిగా వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ. వ్యాపా రతత్వం లేకుండా పోటీని తట్టుకుం టోంది. మరింత ఎందగాలి. నవతెలంగాణ యాజమాన్యానికి, స్టాపర్లకు, విలేకర్లకు, సిబ్బందికి శుభాకాంక్షలు.



అనుదినం... జనస్వరం
Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 15 గురువారం, ఆగస్టు 2024

బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్న
శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్

సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాడుతున్న కార్మికులకు అండ..





నవతెలంగాణ-భద్రాచలం రూరల్

సుదీర్ఘకాలంగా భద్రాచలం కార్పెంటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరంగా పోరాడుతూనే, ఆ కార్మికులకు, వారి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి అండగా శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ నిలుస్తుందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, అధ్యక్షులు మధుసూదనాచారిలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహుముఖ కార్యక్రమాల గురించి నవతెలంగాణతో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. 21/10/2019 జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో 21 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా మధుసూదనాచారి, కార్యదర్శిగా అప్పారి రాముతో పాటు గౌరవ అధ్యక్షులుగా బద్దోజు శ్రీను, గౌరవ సలహాదారుడిగా అనుకోజు నాగభూషణంతో పాటు సహాయ కార్యదర్శిగా చాట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఇల్లా సత్యనారాయణలను ఎన్నుకోగా మిగతా సభ్యులను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. గత కమిటీ నిర్వహించిన కార్యక్రమాలను కొనసాగిస్తూ యూనియన్ సభ్యత్వం కలిగి ఉన్న సుమారు 200 మంది సభ్యులకు లేబర్ కార్డులను నమోదు చేయించడం ద్వారా కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుండి సహాయాన్ని పొందే అవకాశం కలిగిందని అన్నారు. అంతేకాకుండా యూనియన్‌లో సభ్యత్వం కలిగిన కార్మికుడు మరణిస్తే అంత్యక్రియల నిమిత్తం యూనియన్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని, కరోనా సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కార్మికుల కుటుంబాలకు యూనియన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా వరదలలో ముంపుకి గురైన కార్మికులకు అండగా యూనియన్ నిలిచి ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. కార్పెంటర్స్ పై ఫారెస్ట్ అధికారుల వేధింపులను నివారించేందుకు సీఐటియు ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహించి ఎఫ్ఆర్ఓడిఎఫ్ఎల్‌తో చర్చించి కార్మికులకు రక్షణగా యూనియన్ నిలిచిందని, అంతేకాకుండా ఇతర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటియు చేసే ప్రతీ పోరాటానికి కార్పెంటర్స్ యూనియన్ మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఒకవైపు సేవా కార్యక్రమాలు, మరోవైపు పోరాటాలు, పలు స్వచ్ఛంద బహుముఖ కార్యక్రమాలు కూడా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు ఇతర ప్రాముఖ్యత గల రోజుల్లో జెండా ఆవిష్కరణలు వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. లేబర్ కార్డు చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 60 మంది కార్మికులకు యూనియన్ సీనియర్ నాయకులు అనుకోజు నరసింహ చారి తన వ్యక్తిగత డబ్బుతో కార్మికులకు లేబర్ కార్డులను చేయించి తన ఉధర్యాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తాళబత్తుల అనిల్ రాంబాబు, షరీఫ్ హరిబాబు, అనుభవి శ్రీనివాస్ మొదలగు సభ్యులు యూనియన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని చెప్పారు. యూనియన్ బలోపేతం కార్మికులను ఐక్యంగా ఉంచి సమస్యలపై పోరాడేందుకు సహకరిస్తున్న కమిటీ సభ్యులందరికీ మధుసూదనా చారి, అప్పారి రాము ప్రత్యేక విప్లవాది వందనాలు తెలియజేస్తూ కార్మికులందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు నవతెలంగాణ పత్రిక ద్వారా తెలియజేశారు.



సమాజ సేవకుడు,
పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ గొల్ల భూపతి రావు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఉద్యాన శాఖలో అధికారిగా నియమితుడై తనదైన ముద్రను ఏర్పాటు చేసుకొని ఐటీడీఎ గిరిజనులతో మమేకమై వివిధ రకాల పండ్ల తోటలను పెంచడంలో శిక్షణ ఇచ్చి వారి మన్నలను చూరగొన్నారు భద్రాచలం వాసి గొల్ల భూపతి రావు. ఉద్యోగ ప్రస్థానంలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోవడం వీరి ప్రత్యేకత. వీరి సమర్ధతను గుర్తించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, కలెక్టర్లు, పలు అవార్డులు ఇచ్చి సన్మానించారు. వీరి పిల్లలు అమెరికా, కెనడా దేశాలలో స్థిర పడినప్పటికీ స్వతహాగా సేవాగుణం కలిగిన వీరు, పదవీ విరమణ తదుపరి ఐటీడీఏలో కొనసాగవలసినిదిగా కోరినప్పటికీ సున్నితంగా తిరస్కించారు. భద్రాచలానికి తన సేవలు అందించాలని నిర్ణయించుకున్నారు. తన అభిమతం ప్రకారం, మిత్రుల సూచనలతో గ్రీన్ భద్రాద్రిలో తన సేవలను ప్రారంభించారు. మొక్కలు పెంచడంలో 30 సం.లు అనుభవం ఉన్న భూపతి రావు తనదైన శైలితో కొన్ని వేల మొక్కలు భద్రాద్రిలో తోటి సభ్యుల సహకారంతో నాటి వాటి రక్షణ బాధ్యతలు స్వీకరించి వృక్షాలుగా మార్చిన ఘనత భూపతి రావుకి దక్కుతుంది. భూపతి రావు ప్రస్తుతం గ్రీన్ భద్రాద్రిలో గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2014 సం.లో రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ హైదరాబాద్ వారు గ్రీన్ భద్రాద్రి సేవలను గుర్తించి రాష్ట్ర పర్యావరణ అవార్డును హైదరాబాదులో ప్రదానం చేయడం జరిగినది. వీరి నిస్వార్థ సేవలను గుర్తించిన వివిధ సంస్థలు 40 పైచిలుకు అవార్డులు వీరికి ప్రదానం చేశారు. అందులో జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు ఉండటం విశేషం. అంతేకాకుండా ప్రభుత్వం నుండి మెరిట్ అవార్డ్స్ కూడా తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దినోత్సవాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హరితోత్సవ అవార్డును అటవీ శాఖ మంత్రి ద్వారా స్వీకరించారు. భద్రాద్రి ఏఎస్‌పి ద్వారా రెండు అవార్డులు స్వీకరించారు. వీరు సాధించిన అవార్డ్స్ లో ప్రదానంగా హరిత మిత్ర, హరిత రత్న, తెలంగాణ రత్న, ఉద్యాన మిత్ర, ఉద్యాన రత్న, గ్రీన్ వారియర్, గ్రీన్ ఛాలెంజర్, అంబేద్కర్ ఫెలోషిప్, మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ ఫ్రమ్ లయన్స్, హరితోత్సవ రాష్ట్ర అవార్డ్ ను స్వీకరించారు. హైదరాబాద్ వల్లూరి సంస్థ నుండి బంగారు నంది అవార్డ్ ను పొందారు. వీరు లయన్స్ క్లబ్ రెడ్ క్రాస్, పలు స్వచ్ఛంద సంస్థలలో సేవలను కొనసాగిస్తూ నిరుపేదలకు అభాగ్యులకు ఆశ్రమాలకు ఆర్థిక సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నారు. జాతీయ స్థాయిలో వీరి సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సెనేట్ పాండిచ్చేరి నందు 2021 అక్టోబర్‌లో జరిగిన కార్యక్రమంలో పర్యావరణంపై గౌరవ డాక్టరేటును ప్రదానం చేయడం జరిగినది. ఇటువంటి ప్రజా సేవకులు తమ సేవలను భద్రాద్రిలో ఇలాగే కొనసాగాలని భద్రాద్రి వాసులు కోరుకుంటున్నారు. అంతేకాకుండా ఉద్యాన రైతులు రాష్ట్రవ్యాప్తంగా వారి సమస్యలను అడిగిన వెంటనే స్పందించి నివారణ చర్యలు సలహాలు ఇస్తుంటారు. పూలతోటలు అభివృద్ధి చేయడంలో వీరు దిట్ట ఎన్నో తోటలను భద్రాద్రిలో అభివృద్ధి చేశారు.




నృత్య కళాకారుని వైష్ణవికి అభినందనల వెల్లువ

నవతెలంగాణ భద్రాచలం రూరల్

ఇటీవల వారణాసి, అయోధ్య వారి ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో భద్రాచలం త్రివేణి స్కూల్ కి చెందిన వైష్ణవి పాల్గొని వారణాసి, శివగంగా, అయోధ్య, బలరామ అవార్డులను గెలుచుకున్నారు. అంతేగాక ఈ బాలిక అనేక రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో పాల్గొని అనేకమార్లు బహుమతులు గెలుచుకున్నారు. చిన్ననాటి నుంచి నృత్యం పట్ల తనకున్న ఆసక్తిని గమనించి తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. ఆమె ప్రముఖ భద్రాచలం నాట్య గురువు వరలక్ష్మి దగ్గర కూచిపూడి అభ్యసిస్తున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలికను త్రివేణి స్కూల్ యాజమాన్యం, పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా బాలిక తనను ప్రోత్సహించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.
























సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా సమస్యలే అక్షరాలుగా... నిలుస్తున్న నవతెలంగాణ :

టీ.చైతన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, భద్రాచలం

అందరికీ న్యాయం అందాలన్న లక్ష్యంతో విలువలకు కట్టుబడి దోపిడీకి గురవుతున్న సమాజం పక్షాన నిలుస్తూ వాస్తవాలను ప్రపంచానికి తెలియజేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశక్తి నుండి నవతెలంగాణగా రూపాంతరం చెంది ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న పత్రికకు, పత్రికలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం అభినందనీయం.



ప్రజా గొంతుక..

రైతు పక్షపాతి నవతెలంగాణ

అభినేని శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మెన్, భద్రాచలం

ప్రజా సమస్యలే ఎజెండాగా నిరంతరం ఆసక్తికర కథనాలు రాస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు ప్రభుత్వం అందించే పథకాల వివరాలను ప్రజలకు తెలిసే విధంగా వార్తలు రాస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నిరంతరం రైతు సమస్యలపై ప్రత్యేక కథనాలతో పాటు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న ఆటుపోటులను ప్రపంచానికి తెలిసే విధంగా రైతు పక్షపాతిగా నిలుస్తున్న నవతెలంగాణ పత్రిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానను.

సమాజంలో పత్రికలది కీలకపాత్ర...

భద్రాచలం సీఐ సంజీవరావు, భద్రాచలం రూరల్



సమాజంలో పత్రికలది కీలక పాత్ర అటువంటి పత్రిక రంగంలో విలువలతో కూడిన వాస్తవాలను ప్రచురిస్తున్న నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. చెడు వైపు ప్రజలు వెళ్లకుండా చైతన్యవంతమైన కథనాలను రాస్తూ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత గల పత్రికగా నవతెలంగాణ నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

గిరిజనుల సమస్యలతో పాటు సంస్కృతీ సంప్రదాయాలను ప్రచురిస్తున్న నవతెలంగాణ పత్రికకు "9వ వార్షికోత్సవ" శుభాకాంక్షలు

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి
బి.రాహుల్, భద్రాచలం



మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను చాటుకుంటూ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ ఇదే సందర్భంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

పోరాడే వారి ఆయుధం, ప్రశ్నించే వారి గొంతుక నవతెలంగాణ :

జీఎస్ శంకర్రావు ప్రభావతి, చైర్మెన్ వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భద్రాచలం

దోపిడీకి గురవుతున్న ప్రజల పక్షాన నిలుస్తూ పోరాడే వారి చేతిలో ఆయుధంగా నిలుస్తూ ప్రశ్నించే వారి గొంతుకగా విప్లవ బాటలో పయనిస్తూ వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులు రాజ్యాన్ని ఏలుతున్న రోజుల్లో కూడా నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి వామపక్ష భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తూ సమాజంలో జరుగుతున్న చెడుని ఎత్తి చూపిస్తూ నిరంతరం పోరాటాలకు అండగా నిలుస్తూ 9వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రికకు శుభాకాంక్షలు. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుంటూ ఆటుపోటులను ఎదుర్కొంటూ పత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు.



కార్మిక కర్షక పత్రిక నవతెలంగాణ

షేక్ అజీమ్, టీడీపీ మహబూబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, భద్రాచలం రూరల్



సుదీర్ఘకాలం పాటు ప్రజాశక్తిగా రాష్ట్ర విభజన నేపథ్యంలో నవతెలంగాణగా రూపాంతరం చెంది అనుక్షణం జనస్వరంగా నిలుస్తూ కార్మిక కర్షక పక్ష పత్రికగా పేరు పొందిన నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజా సమస్యలే అక్షరాలుగా మలుచుకొని పత్రికారంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవతెలంగాణ దినపత్రిక మరెన్నో వార్షికోత్సవాలు విజయవంతంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కార్మికుల పక్షాన నిలుస్తున్న పత్రికకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందిస్తాం, అండగా ఉంటాం.

కర్షకుల కష్టజీవుల కరదీపిక నవతెలంగాణ

రైతు సంఘం సీనియర్ నాయకులు కొడాలి లోకేష్ బాబు



కర్షకుల కష్టజీవుల కరదీపిక నవతెలంగాణ పత్రిక ఆవిర్భావించి 8వ వసంతాలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని 9వ వసంత వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు. పత్రికలు నిత్యం ప్రజాసమస్యలు వెలికితీయాలి. అటువంటి వాటిలో నవతెలంగాణ ఒకటి. నవతెలంగాణ కార్మికులు, కార్షకల పక్షాన కథనాలు రాయడం బాగుంది.

ప్రజల పత్రిక నవతెలంగాణ : పొదెం వీరయ్య, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, భద్రాచలం రూరల్



అధికార పక్షానికో, ప్రతిపక్షానికో వత్తాసు పలకకుండా నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ వాస్తవాలను అక్షర రూపంలో మలుస్తూ ప్రజా సమస్యలపై కథనాలను రాస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నవతెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా కథనాలు రాయడంతో పాటు ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళుతూ పత్రికా రంగంలో అగ్రస్థానంలో నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్న నవతెలంగాణ




పాకాల దుర్గాప్రసాద్, ఐటీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బూర్గంపహాడ్

అనునిత్యం సమాజంలో మార్పు తీసుకురావడానికి అక్షరాలే ఆయుధాలుగా నిరంతరం పోరాడుతున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విలువలకు కట్టుబడి నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలే అజెండాగా కథనాలను రాస్తున్న నవతెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆర్థిక ఇబ్బందులతో పాటు ఎన్ని అటుపోటులు ఎదురైనా నవతెలంగాణ పత్రికలోనే విధులు నిర్వహిస్తూ పత్రికను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు విలువలతో కూడిన నవతెలంగాణ పత్రికకు జీవిత చందాదారుడుగా ఉన్నందుకు గర్విస్తున్నాను.









శాస్త్రీయ అవగాహన కలిగించే పత్రిక 'నవతెలంగాణ'

జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్, మణుగూరు



ప్రజలను, కార్మికులను మేధావులను అధికారులను శాస్త్రీయ అవగాహన కలిగించే దిశగా నవతెలంగాణ పనిచేస్తుంది. చారిత్రక దృక్పథంతో ప్రజా చైతన్యాన్ని కలిగిస్తుంది. నవతెలంగాణలో ఆర్థిక అంశాలపై వచ్చే ఆర్టికల్స్ సమాజాన్ని ఆలోచింపజేస్తాయి. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా సిబ్బందికి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు.

అనుదినం జనస్వరం అనే నినాదంతో ముందుకు సాగుతున్న నవతెలంగాణ

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, అశ్వాపురం



అనుదినం జనస్వరం అనే నినాదంతో ముందుకు సాగుతూ పత్రిక ప్రారంభం నుండి నేటి వరకు ప్రజా సమస్యలను ప్రతిభంభించేలా వార్తా కథనాలు రాస్తూ ప్రజలకు చేరువైన పత్రిక నవతెలంగాణ. గత ఎనిమిదేళ్ళుగా ప్రజలతోపాటు కార్మిక, కర్షకుల మన్ననలు పొందుతూ నేడు తొమ్మిదో వసంతంలోకి అడుగుపెడుతూ దిగ్విజయంగా ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రికకు ఆర్థిక శుభాకాంక్షలు.

పొజిషన్‌లో ఉన్న రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందజేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ



నవతెలంగాణ-దుమ్ముగూడెం

పొజిషన్‌లో ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను అందజేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. బుధవారం దుమ్ముగూడెం పీఏసీఎస్‌లో రైతు రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయడంతో పాటు జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రైతులు అడంగల్ ద్వారా తీసుకున్న రుణాలు, పట్టా పాస్ పుస్తకంపై తీసుకున్న రుణాలకి, పట్టా పుస్తకం లేనివారికి రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్స్ బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి, ప్రజా ఉద్యమాల దిక్సూచి

ఆర్.మధుసూదన్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, మణుగూరు



నవతెలంగాణ దినపత్రిక పేదల పక్షపాతి. ప్రజా ఉద్యమాల దిక్సూచి. వామపక్ష భావజాలాన్ని ప్రచారం చేసే ఏకైక దినపత్రిక నవతెలంగాణ. మంచి విషయాలను వెలుగులోకి తెస్తుంది. సమాజానికి చేరవేస్తుంది. నవతెలంగాణలో వచ్చే ఆర్టికల్స్ చైతన్యవంతంగా, శాస్త్రీయంగా ఉంటాయి. ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా ఈ పత్రిక పనిచేస్తుంది. 9వ వార్షికోత్సవ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ'

తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్, దుమ్ముగూడెం



నిజాలను నిర్భయంగా రాసే దినపత్రిక నవతెలంగాణ పత్రిక మాత్రమేనని దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ అన్నారు. నవతెలంగాణ పత్రిక ఏర్పడి 8 వసంతాలు పూర్తిచేసుకుని 9వ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణ యాజమాన్యానికి, పాఠకులకు, మండల ప్రజలకు వార్షికోత్సవ శుభాకాంక్షలతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ ప్రత్యేక కోర్టు క్యాలెండర్ రూపొందించడం అభినందనీయం

బార్ అసోషియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్, ఇల్లందు



అన్ని వర్గాలకు ముఖ్యంగా న్యాయవాదులకు నవతెలంగాణ ఎంతో ఉపయోగపడుతోంది. ఎవరికి భయపడకుండా వార్తలు, స్టోరీలు నిష్పక్షపాతంగా వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ. రాష్ట్ర వ్యాపితంగా న్యాయవాదులకోసం భారీ సైజులో కోర్టు క్యాలెండర్ ప్రత్యేకంగా రూపొందించడం, ఉచితంగా అందించడం అభినందనీయం. కోర్టు నోటీసులు ప్రచురిస్తు న్యాయవాదులకు, కక్షిదారులకు అందుబాటులో నవతెంగాణ ఉందోంది. 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

విలువలతో కూడిన పత్రిక 'నవతెలంగాణ'

కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు

కోడిశాల రాములు, మణుగూరు



సామాజిక విలువలతో కూడిన దినపత్రిక నవతెలంగాణ సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న మూఢనమ్మకాలను ఎండగడుతుంది. ప్రజలకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తుంది. ఆధునిక సమాజంలో కూడా మతాలు, కులాల పేరుతో విభజన రేఖ గీస్తున్న ఫాసిస్ట్ విధానానికి వ్యతిరేకంగా పోరాటపటిమను కలిగిన ఏకైక దినపత్రిక నవతెలంగాణ. తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి సిబ్బందికి, శుభాకాంక్షలు.

ప్రతి అక్షరం... ప్రజాకోణం

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వై.వంశీకృష్ణ, దుమ్ముగూడెం



ప్రజా సమస్యలను గుర్తించి వాటిని అక్షర రూపంలో పాలకులకు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేసే నవతెలంగాణ పత్రిక ప్రతి అక్షరం ప్రజా కోణం కోసం మాత్రమే. నవతెలంగాణ పత్రిక 8 వసంతాలు పూర్తిచేసుకుని 9వ వసంత వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకుంటున్న శుభ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజా పక్షాన నిలబడే పత్రిక నవతెలంగాణ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, అశ్వాపురం



ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యన వారధిలా నిలిచిన పత్రిక నవతెలంగాణ దినపత్రిక. గడచిన ఎనిమిదేళ్ల కాలంలో పోటీ ప్రపంచంలో తట్టుకుంటూ ప్రజా సమస్యలే పరమావధిగా ముందుకు సాగుతూ నేడు 9వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పత్రికకు, విలేకరులు, యాజమాన్యానికి శుభాకాంక్షలు.



ప్రజా గళం నవతెలంగాణ

ఎంపీడీవో గంటా వరప్రసాద్, అశ్వాపురం

అనునిత్యం ప్రజల కోసం వారి సమస్యలను వెలికి తీయడంలో ప్రజా గళంగా ముందుకు సాగుతున్నది నవతెలంగాణ దినపత్రిక. గత ఎనిమిదేళ్ల పాటు దిగ్విజయంగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతూ 9వ వసంతంలోకి అడుగుపెట్టడం శుభపరిణామం. మునుముందు రోజుల్లో మరింత ప్రజలకు చేరువు కావాలని యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.

కార్మికుల పక్షపత్రిక నవతెలంగాణ

9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డి, భద్రాచలం



అనునిత్యం జనస్వరంగా కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ కార్మిక పోరాటాలను అండ దండగా ఉంటూ కార్మిక కర్షక పక్ష పత్రికగా నిలిచిన నవతెలంగాణ దినపత్రికకు తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజా పోరాటాలను ప్రచారం చేయడంతో పాటు ప్రజా సమస్యలను వెలికి తీసి కథనాల రూపంలో ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తూ అనేక సైదాంతిక వ్యాసాలను కార్యకర్తలకు అందిస్తున్న నవతెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ప్రజాశక్తిగా సుదీర్ఘకాలం ప్రజల పక్షాన నిలిచి నవతెలంగాణగా విధానాలకు విలువలకు కట్టుబడి వామపక్ష భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నవతెలంగాణ పత్రికకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పత్రికలో పనిచేస్తున్న కార్మికులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తహసీల్దార్ నాగ భవాని, టేకులపల్లి



నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. మండల ప్రజలందరికీ నా తరఫున, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తరుపున 78వ స్వాతంత్రం దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు మనం జరుపుకుంటున్న ఈ సంబరాలు ఈ వేడుకలు అన్నీ కూడా ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాల వల్ల స్వాతంత్రం పొంది, ఈ నాడు వేడుకలను ప్రతి సంవత్సరం సంతోషంగా జరుపుకుంటున్నాము. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భిన్నత్వంలో ఏకత్వం అనేది మన దేశ గొప్పతనం. అన్ని దేశాలు కూడా ఈరోజు మన దేశం వైపు చూస్తూ గర్విస్తున్న విషయం భిన్నత్వంలో ఏకత్వం....ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశ ఘనత ఈరోజు ప్రపంచంలోనే ఏ స్థాయిలో ఉందో రోజు చూస్తూనే ఉన్నాం. స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ఈ రోజు ప్రతి ఒక్కరం కూడా పునరంకితమై ఈ దేశ అభివృద్ధిలో తోడ్పాటు అందించాలని ప్రపంచంలో మన దేశ ఘనతను ఇంకా పెంపొందించాలని కోరుకుంటూ మరొకసారి అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

అను క్షణం ప్రజల పక్షం నవతెలంగాణ

ఎంపీడీవో జి.రవీందర్ రావు, టేకులపల్లి



ప్రజా సమస్యలే ధ్యేయంగా నవతెలంగాణ ముందు వరసలో ఉంటూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అను క్షణం ప్రజల పక్షాన ఉంటూనే ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా వెలికితీసి, వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా వివరిస్తూ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. నిరుపేద, కులము మతము జాతీ భేదం లేకుండా అన్ని పక్షాల ప్రజలకు మద్దతుగా నిలుస్తోంది. మునుముందు నవతెలంగాణ దినపత్రిక ముందుకు వెళ్లాలని 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ

కాంగ్రెస్ మండల యువజన నాయకుడు వేముల నరేష్, అన్నపురెడ్డిపల్లి



ప్రశ్నించే గొంతుకుగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంలో నవతెలంగాణ ఎంతో ముందుంటుంది. ప్రజలకు, ప్రభుత్వానికి ఒక వారధిలా పని చేస్తున్న దిన పత్రిక నవతెలంగాణ. అటువంటి పత్రిక 9వ వార్షికోత్సవం చేసుకోవడం చాలా సంతోషం. రానున్న రోజుల్లో మరెన్నో సమస్యలు పైన పోరాడాలని కోరుకుంటూ 9వ వార్షికోత్సవం శుభాకంక్షలు.

'నవో'త్సవం

మొదటిపేజీ తరవాయి

విద్యారంగ సమస్యలను వెలికితీసింది. ప్రజలకందుతున్న వైద్యంలో లోపాలు, పింఛన్‌లలో జాప్యాన్ని ప్రశ్నించింది. ఉపాధికూలీలకు అండగా నిలిచింది. అభివృద్ధి, సంక్షేమపరంగా ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, మౌలిక వసతులపై అనేక కథనాలను రాసింది. వివిధ పథకాలు, అభివృద్ధి పనుల్లో లోపాలను ఏకరువు పెట్టింది. ఈ వర్గం...ఆవర్గమని వివక్ష చూపకుండా ప్రజలకు ఏ సమస్య ఉన్నా నవతెలంగాణ కదనాల్లో ప్రస్ఫుటమైంది. భూ ఆక్రమణలు, విద్యుత్ సమస్యలు, ధరణి ఇక్కట్లు, పారిశుధ్య లోపాలు, రోడ్ల నిర్వహణలో లోటుపాట్లు, నీటిపారుదల వ్యవస్థ, తాగునీటి కటకట, పట్టణ, గ్రామీణ సమస్యలు, ఏజెన్సీ ప్రజల వ్యథలు, నదీ పరీవాహక ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులు, ప్రజల సంస్కృతి, జీవన రీతులు, సామాజిక సమస్యలపై నవతెలంగాణ కథనాలు అందించింది.

అవినీతి, అక్రమాలు..ఆక్రమణలపై...

ప్రభుత్వరంగ సంస్థల్లో నెలకొన్న అవినీతి అక్రమాలపై అనేక కథనాలు నవతెలంగాణలో ప్రచురితమయ్యాయి. ముఖ్యంగా వైద్యఆరోగ్యశాఖలోని నకిలీ సర్టిఫికెట్లతో విధులు, నిధుల దుర్వినియోగం, అక్రమ పదోన్నతులు, బదిలీలు ఇలాంటివెన్నో కథనాలను 'నవతెలంగాణ' ప్రచురించింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం, అధికారులు విజిలెన్స్ విచారణ నిర్వహిస్తున్నారు. అనేక చోట్ల ప్రభుత్వ స్థలాల దురాక్రమణలపై కథనాలు రాసిన ఫలితంగా బాధితులకు న్యాయం జరిగిన ఉదంతాలు ఉన్నాయి. కొందరు పెద్దలు పేదలు, రైతుల భూములకు వెళ్లే దారులు లేకుండా...పొలాలకు నీళ్లు రాకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడంపైనా పత్రికలో వచ్చిన కథనాలతో యంత్రాంగం కదిలి చర్యలు తీసుకుంది. ఇవి మచ్చుకు మాత్రమే ఇంకా అనేక అక్రమాలను వెలికి తీయడంలో 'నవతెలంగాణ' ముందుంది.

ఉద్యమాలకు అండగా...

సమస్యలపై ఉద్యమాలు చేసే వర్గాలకు అండగా నవతెలంగాణ నిలిచింది. గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధితులు, రైల్వే ప్రాజెక్టుల నిర్వాసితులు, ప్రజలకు అసౌకర్యం కలిగించే రీతిలో నిర్మాణాలు, ధరణి సంబంధిత సమస్యలపై రైతుల ఉద్యమాలు, పోడు రైతుల పోరాటాలు, పంచాయతీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, బగ్గు గనుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలకు అండగా 'నవతెలంగాణ' నిలిచింది. ప్రజాపోరాటాల లక్ష్యం నెరవేర్చడంలో నవతెలంగాణ తనవంతు పాత్ర పోషించింది. ప్రజా కోణంలోనే రాజకీయ విశ్లేషణలు సైతం చేసి ఆకట్టుకుంది. ఎన్నికల విశ్లేషణలు, వివిధ పార్టీల వ్యూహాలు...విధానాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తకథనాలను అందించింది 'నవతెలంగాణ' అనుదినం జనస్వరమై వర్ధిల్లుతోంది.


మాఫీ కాని చిక్కులు
రుణమాఫీ పథకంలో అడుగడుగునా ప్రతిబంధకాలు


యువత చిత్తు

అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | 15 గురువారం, ఆగస్టు 2024

నిజాన్ని నిర్భయంగా వెలికి తీస్తున్న

'నవతెలంగాణ'

పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మచ్చ వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం)

నియోజవర్గ కన్వీనర్, భద్రాచలం



ఒత్తిడిలకు తలంగకుండా నిజాన్ని నిర్భయంగా రాస్తూ వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజాశక్తిగా అనుదినం ప్రజల సమస్యలను బడుగు, బలహీన వర్గాల పోరాటాలను ప్రచురిస్తూ సుదీర్ఘ కాలం పాటు అక్షరాలు ఆయుధాలుగా పనిచేసి మారిన రాజకీయ సమీకరణ నేపథ్యంలో నవతెలంగాణ రూపాంతరం చెంది విలువలు, విధానాలకు ఎక్కడా రాజీ పడకుండా ప్రతి నిత్యం ప్రజల పక్షాన నిలుస్తుంది. పాలకులు చేస్తున్న పొరపాటులను ఎండగడుతూ కార్పొరేట్ బూర్జువశక్తులకు తలంచకుండా పనిచేస్తున్న నవతెలంగాణ పత్రిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలి.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా

'నవతెలంగాణ'

ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు



అనేక ప్రజా సమస్యలను వెలికి తీస్తూ పరిష్కారం కోసం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. కుల, మతాలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలను పత్రిక ఆదరిస్తోంది. లౌకిక ప్రజాస్వామ్య విలులను కాపాడటంలో అనేక కథనాలు, వ్యాసాలు ప్రచురిస్తు ముందు పీఠిన నిలుస్తోంది. నవతెలంగాణ పత్రికలో వాస్తవిక కథనాలతో వస్తున్న మానవి శీర్షిక, సంపాదకీయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటోందని 9వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు.

వాస్తవ సమాచార కరదీపిక

'నవతెలంగాణ'

పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మాగంటి రమేష్ బాబు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్, భద్రాచలం



వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజా సమస్యలను కథనాల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ పత్రికా రంగంలో తనదైన ప్రత్యేక శైలిని చాటుకుంటున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. రాజకీయ సామాజిక అంశాలతో పాటు విద్యార్థులకు కావలసిన విద్యా సమాచారాన్ని కూడా అందిస్తున్న నవతెలంగాణ దినపత్రిక అంటే దివంగత మాగంటి సూర్యంకి ప్రత్యేకమైన అభిమానం. మారుతున్న టెక్నాలజీలో పత్రికా రంగానికి వస్తున్న ఆటుపోటులను తట్టుకొని నిలబడి పత్రిక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ అనుక్షణం జనస్వరంగా నిలుస్తున్న పత్రికకు పత్రికలో పనిచేసే సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

నవతెలంగాణ పత్రికకు ప్రజల ఆదరణ

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, అశ్వారావుపేట



ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా నేపథ్యంలో అచ్చు పత్రికలు ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. ఈ క్రమంలో వామపక్ష భావ జాలంతో నిర్వహించే నవతెలంగాణ లాంటి పత్రికకు ప్రజల ఆదరణ ఎంతో ఉంది. తొమ్మిదో వార్షికోత్సవం జరుపుకుంటున్న నవ తెలంగాణ యాజ మాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు. పాఠకులకు, ప్రకటన కర్తలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు.

సూక్ష్మస్థాయిలో పరిశీలించే వార్తలు, కథనాలు వస్తాయి

100 పడకల ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్, మణుగూరు



నవతెలంగాణ దినపత్రికలో వచ్చే ప్రతి కథనం, వార్తలు సూక్ష్మస్థాయిలో పరిశీలిస్తారు. కట్టు కథలు, ఊహగానాలు ఉండవు. శాస్త్రీయంగా సీజనల్‌లో వచ్చే వ్యాధులను ముందే అంచనా వేసి ప్రభుత్వాలకి, అధికారులను మేలుకొలుపుతుంది. ప్రజలు చదవాల్సిన పత్రిక నవతెలంగాణ. 9వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.

అనుదినం... జనస్వరం
ఖమ్మం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
08 పేజీలు
గురువారం 15 ఆగస్టు 2024
www.navatelangana.com

'సీతారామ' కరుణించేనా..?

- వృథా అయిన రైతుల త్యాగం..?
- నియోజకవర్గంలోని భూమాతకు బీటలు
- ప్రాజెక్టు మన ప్రాంతంలో ఉన్న ఎకరాకు పారని నీరు
- నేడు మంత్రులతో ఫేస్ 1 పంప్ హౌస్ ప్రారంభం

▸ మెయిన్ 8లో...





ఎక్కడ ప్రజా సమస్య ఉంటే అక్కడ ఉండే పత్రిక 'నవతెలంగాణ'. అనుదినం జనస్వరమై...ప్రతీ వార్త కథనంలోనూ ప్రజల కోణంలో చూపించిన పత్రిక ఇదీ. ప్రజా సమస్యలను ఏకరువు పెడుతూ ప్రభుత్వాలను కదిలించేలా కథనాలు అనేకం వెలువడుతుండటంతో బూర్జువ పత్రికలకు దీటుగా ఇది నిలుస్తోంది. అవినీతి, అక్రమాలను వెలికి తీస్తోంది. వివక్షతకు తావులేని జర్నలిజాన్ని అందిస్తోంది. గడిచిన ఏడాది కాలంలో 'నవతెలంగాణ' ఎన్నో వార్త కథనాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించింది. ప్రజాసమస్యలకు పరిష్కారం చూపింది. శ్రమజీవులు, పేదల పక్షాన నిలిచే వార్తలను రాసింది. బాధితులకు ఇదో భరోసాగా నిలిచింది. అభివృద్ధి, సంక్షేమాలకు దిక్సూచిలా నిలుస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులకు అభివృద్ధి, సంక్షేమాలపై స్పృహను కలిగించే రీతిలో అనేక కథనాలను 'నవతెలంగాణ' అందించింది. 'నవతెలంగాణ' దినపత్రిక ఏడాది కాలంలో సాగించిన ప్రస్థానంపై ప్రత్యేక కథనం...

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'నవో'త్సవం

అనుదినం జన స్వరం





- ప్రజాకోణం నుంచే వార్తలు
- ప్రజా సమస్యల పరిష్కార సూచిక
- అవినీతి, అక్రమాల వెలికితీత...
- పేదల పక్షాన నిలిచే కథనాలు
- వివక్షతకు తావులేని జర్నలిజం
- ప్రభుత్వానికి దిక్సూచిలా ముందుకు...

రైతుల పక్షాన...

ప్రత్యేకంగా రైతుల పక్షాన నిలుస్తూ అనేక కథనాలను ఏడాది కాలంలో నవతెలంగాణ అందించింది. రైతుబంధు మొదలు నేటి భరోసా వరకు ఆలస్యమైనా...అర్హులకు అందకపోయినా...రుణమాఫీలో నెలకొన్న సమస్యలపైనా...రైతులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలపైనా...ఆ హామీలలో పారదర్శకత లోపించడంపైనా...ఇలా ఎన్నో వార్త కథనాలు 'నవతెలంగాణ'లో ప్రచురితమయ్యాయి. పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెట్లలో మోసాలు, మార్కెట్ ఆదాయానికి గండిపెట్టడం, పంట పెట్టుబడులు, పంటలకు వస్తున్న తెగుళ్లు...శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలపై కథనాలు రాసింది. ఆయిల్‌పామ్ రైతుల ఇబ్బందులను ప్రత్యేకంగా ప్రస్తావించింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విషయంలో రైతులు, డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు విశ్లేషించింది. రుణమాఫీ, రైతుభరోసాలో చిక్కులు, అధికారులు పెడుతున్న కొర్రీలు ఇలా ఎన్నో కథనాలను ప్రచురించింది. కౌలు రైతులు, గొల్లకుర్మలు, మత్స్యకారులు, పశువులకు వస్తున్న వ్యాధులు, పాడిపరిశ్రమలో నెలకొన్న సమస్యలు, బిల్లుల ఆలస్యం ఇలాంటివెన్నో కథనాలుగా రాసి సంబంధిత రైతులకు న్యాయం చేయడంలో 'నవతెలంగాణ' ముందంజలో నిలిచింది.

ప్రజా సమస్యలపై...

ప్రజల పక్షాన నిలిచే అనేక కథనాలను నవతెలంగాణ అందించింది.

▸ మిగతా 6లో...



ప్రైవేట్ ఎలక్ట్రిషిన్ యూనియన్ మండల కమిటీ సమావేశం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో ప్రైవేట్ ఎల క్ట్రిషన్ సంక్షేమ సంఘం మండల సమావేశం జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు అధ్యక్షతన నిర్వహించా రు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిషన్స్ తమ పని సమయంలో తరచుగా వివిధ రకాల సవాళ్లు, సమస్యలను ఎదుర్కొంటారు.ఇవి ప్రధానంగా సాంకేతిక, భద్రతా వృత్తి పరమైన విభాగాలకు సంబంధించినవి ఎలక్ట్రికల్ షాక్స్ ప్రమాదకర వోల్టేజ్‌తో పని చేస్తుండగా అనుకో కుండా షాక్ తగలడం తప్పుగా కనెక్ట్ చేసిన వైర్లు లేదా షార్ట్ సర్క్యూట్‌ల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించ వచ్చునని తెలిపారు. భవన నిర్మాణంలో ఎత్తైన ప్రదేశాలలో పనిచేస్తున్నప్పుడు కింద తేమ ఉండడం వల్ల ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి ఖచ్చితమైన సమయానికి పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఒకేసారి అనేక ప్రాజెక్ట్‌లపై పని చేయడం ఎలక్ట్రికల్ రంగంలో కొత్త టెక్నాలజీలు, ప్రామాణికతలను తెలుసుకోలేక పోవడం కొత్త విధానాలకు అనుగుణంగా నిరంతరం సర్టిఫికేషన్ పొందడం కస్టమర్ అవసరా లను సరిగ్గా అర్థం చేసుకోవడం కష్టం కావచ్చునని అన్నారు. కస్టమర్‌లు ఊహించిన విధంగా పనిని పూర్తి చేయడం ఈ సమస్యలు అధిగమించడానికి ఎలక్ట్రిషన్స్‌కు సరైన శిక్షణ సరైన పరికరాలు, భద్రతా నిబంధనలు పాటించడం అవసరం అని తెలియజేశారు.ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంక్షేమ సంఘం ఎర్రుపాలెం మండల నూతన కమిటీని ఈ నెల 25వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ అసిమ్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు సిహెచ్ నాగప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్ మల్కార్జున్‌రావు, సహాయ కార్యదర్శి భాస్కరరావు, కోశాధికారి కే జమలయ్య, కార్యవర్గ సభ్యులు కే మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన మలేరియా జిల్లా అధికారి

నవతెలంగాణ-ముదిగొండ



మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి)ను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి, వైద్యాధికారి అంకం అరుణాదేవితో మాట్లాడి సీజన్ సీజనల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటిస్తూ, గ్రామాలలో ఫీవర్ సర్వే చేసి, డ్రైడే, ఫ్రైడేతోపాటు, వైద్య క్యాంపులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో.హెల్త్ సూపర్వైజర్స్ లత, రాణి, పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, ఫార్మసిస్ట్ సత్యవతి, స్టాఫ్ నర్స్ కుమారి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ ఎస్‌హెచ్‌ఓగా ముష్కరాజు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఖమ్మంరూరల్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ ముష్కరాజును నియమిస్తూ మల్టీజోన్ -1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఖమ్మంరూరల్ ఎస్‌హెచ్‌ఓగా ఎస్ఐ స్థాయి అధికారి ఉన్నారు. స్టేషన్‌ను అప్గ్రేడ్ చేస్తూ ఎస్‌హెచ్‌ఓను సీఐ స్థాయి అధికారిని నియమిస్తు మల్టీజోన్-1 ఐజీపీ ఉత్తర్వులు జారీ చేయడంతో స్టేషన్ స్థాయిని పెంచినట్లు అయింది. ఖమ్మంరూరల్ సర్కిల్ సీఐగా ఉన్న రాజిరెడ్డిని హైదరాబాద్‌లోని మల్టీజోన్-1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీచేశారు. మల్టీ జోన్-1 ఐజీపీలో వెయిటింగ్లో ఉన్న ముష్కరాజును ఖమ్మంరూరల్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



న్యూలక్ష్మీపురం కెజిబివిని సందర్శించిన ఎంఈఓ

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయమును మండల విద్యాశాఖ ఇన్చార్జి అధికారి శ్యాంసన్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యాలయంలో ఆయన వసతులను పరిశీలించి, విద్యార్థుల బోధన సామర్థ్యాలపై తనిఖీ చేశారు.10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణ శాతాన్ని సాధించాలని ఆయన సూచించారు. బాలికలకు నాణ్యమైన విద్యతోపాటు, భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేక అధికారి బండారు ఇందిరా, ఉపాధ్యాయునిలు సిబ్బంది పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

నవతెలంగాణ-ఖమ్మం

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఖమ్మంలోని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ లింగస్వామి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సమరయోధుల పింఛన్ పొందుతున్న 50 మందిని సన్మానించుకున్నామని తెలిపారు .ఎందరో మహానుభావుల పోరాటం, ప్రాణత్యాగాల కారణంగా నేడు మనమందరం సంతోషంగా ఉన్నామని, ఆనాడు దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన అనేక మందిని గుర్తు చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని ఎస్బిఐ బ్యాంకుల్లో నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ప్రశాంత్, పెన్షనర్స్ విభాగ చీఫ్ మేనేజర్ బి.పవన్, ఖమ్మం ప్రాంతీయ కార్యాలయ మేనేజర్ కె.రవిందర్, పెన్షన్ విభాగం డిప్యూటీ మేనేజర్ శ్రీరంగయ్య, ఎస్బిఐ ఖమ్మం మెయిన్ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ , జడ్పీ బ్రాంచ్ మేనేజర్ రాకేష్ రోహన్ బ్యాంక్ సిబ్బంది, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-ఎర్రుపాలెం



జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు.మండల కేంద్రమైన ఎర్రుపాలెంశ్రీరస్తు ఫంక్షన్ హాలులో జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల సన్నాహా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు .యువత హక్కులను కాపాడే గొంతుక గా భరోసా కల్పించడంలో నా వంతుగా కృషి చేస్తానని జిల్లా యువ జన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేజండ్ల సాయికుమార్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తూమాటి నవీన్ రెడ్డి మండల అభ్యర్థిగా పోటీ చేస్తున్న దేవరకొండ రాజీవ్ గాంధీ మండల యువజన కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు వివిధ అనుబంధ సంఘ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సైద్ధాంతిక ఆయుధం నవతెలంగాణ

మల్లెంపాటి వీరభద్రరావు, మధు విద్యాసంస్థల కార్యదర్శి,వైరా



సమాజంలో మెజారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధ్యయనం చేయడమే కాక ఆ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కామ్రేడ్ లెనిన్ తరం నుండి భారతదేశంలోని మొదటి తరం కమ్యూనిస్టుల వరకు (కామ్రేడ్ సుందరయ్య తదితరులు) పత్రికను ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక సైద్ధాంతిక ఆయుధంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మా ఇంటికొస్తే ఏమి తెస్తావు...మీ ఇంటికి వస్తే ఏమిస్తావు....అనే భౌతిక పరిస్థితి నెలకొన్న సందర్భంలో సైద్ధాంతిక నిబద్ధతతో కార్పోరేట్ పత్రికలను తలదన్నే విధంగా ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి క్షేత్రస్థాయి వార్తలను సేకరించి ప్రచురిస్తున్న నవతెలంగాణ సిబ్బందికి, యాజమాన్యానికి 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ప్రశ్నించే ప్రజా గొంతుక నవతెలంగాణ

సంక్రాంతి రవికుమార్, ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్



నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుంది. భవిష్యత్తులో కూడా ఆ ప్రయత్నం కొనసాగాలి. వామపక్ష ధోరణితో ప్రజల ఆవేదనను పసిగట్టి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తుతూ ఆధిపత్యం, ఆకలి, అహంకారం, మూఢ విశ్వాసాలపై నిత్య పరిశోధన ద్వారా పరిష్కార వ్యాసాలను ప్రచురించడంలో నవతెలంగాణ దినపత్రిక పెట్టని కోట. ప్రజల భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే ప్రభుత్వ కుట్రలు, నిర్ణయాలు పసిగట్టి వాటిని ప్రజల ముందుకు తీసుకెళ్లే సత్తా కలిగిన దినపత్రిక నవతెలంగాణ. మునుముందు కూడా నిష్పక్షపాతంగా తన సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరుతూ నవతెలంగాణ సిబ్బందికి, యాజమాన్యానికి, ప్రేక్షకులకు, పాఠకులకు ఠాగూర్ విద్యాసంస్థల తరఫున ప్రత్యేకంగా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

కార్మిక వర్గ కరదీపిక నవతెలంగాణ

డాక్టర్ పోతినేని భూమేశ్‌రావు, కరస్పాండెంట్

న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్, వైరా



పత్రికలు ఎన్నైనా ఉండొచ్చు. కానీ ఒకటి మాత్రం కావు. కొన్ని పత్రికలకు తమ వ్యాపారం మాత్రమే ముఖ్యం. మరికొన్నింటికి తమ రాజకీయ యజమానులు మాత్రమే ప్రధానం. మరికొన్ని పత్రికలు పాలకపక్షాల ద్వారాలకు కట్టివేయబడి వుంటాయి. వారి కనుసన్నల్లోనే వార్తలను వ్యాఖ్యలను ప్రసవిస్తూ వుంటాయి. వీనిలో వేటికీ ప్రజాస్వామ్యం పట్ల గౌరవం కానీ ప్రజాసామాన్యం పట్ల సానుభూతి కానీ ఉండదు. పీడిత ప్రజల గొంతుగా, కార్మిక, కర్షక వర్గాల నేస్తంగా, పాలకవర్గాలతో నిరంతరం సమరం కొనసాగిస్తూ, ప్రజాపక్ష మేధావుల ఆలోచనలకు, విశ్లేషణలకు ఆటపట్టైన నవవసంతాల 'నవతెలంగాణ'కు ఇవే మా అభినందనలు. ఈ స్ఫూర్తిని నిర్విరామంగా కొనసాగించాలని కోరుకుంటున్నాము.

ప్రజలను చైతన్యం చేయడంలో నవతెలంగాణ ముందంజ


దేశబోయిన అరుణకుమారి, మండల వ్యవసాయ అధికారి



నవతెలంగాణ దినపత్రిక నిరంతరం కార్మికులు, కర్షకులు ఇతర బడుగు బలహీన వర్గాల సమస్యలపై అనేక కథనాలు ప్రచురిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడం అభినందనీయం. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు ఎప్పటికప్పుడు పరిచయం చేస్తూ వ్యవసాయం పట్ల మరింత ఆసక్తిని కలిగించేలా రాస్తున్న వార్తలు, కథనాలు ప్రశంసనీయం. గత 9 ఏళ్లుగా పత్రికా రంగంలో అగ్రగామిగా నిలుస్తూ ప్రత్యేకతను చాటుకుంటూ చేస్తున్న కృషిని రాబోయే రోజులలో కూడా రెట్టించిన ఉత్సాహంతో కొనసాగిస్తూ ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాం.

పీడితుల గొంతుక నవతెలంగాణ

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు



సమాజంలో పీడితుల పక్షాన నిలబడే పత్రిక నవ తెలంగాణ అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు అన్నారు. వ్యవస్థలో లోపాల్లో ఎత్తిచూపుతూ ప్రజల అవస్థలను పాలకులకు తెలియజేసి పరిష్కార మార్గం చూపే వేదిక నవ తెలంగాణ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

వార్తను వార్తగా అందిస్తున్న పత్రిక

డాక్టర్ ఆర్.సీతారాం, కాళోజీ అవార్డు గ్రహీత, దేవులపల్లి

రామానుజరావు పురస్కార గ్రహీత



ప్రజాపక్షం వహిస్తూ...వార్తలను నిక్కచ్చిగా వ్యాపార దృష్టితో కాకుండా వార్తను వార్తగా అందిస్తున్న పత్రిక. అభివృద్ధి, సంక్షేమాల తీరుతెన్నులను విమర్శనాత్మకంగా చూస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న పత్రిక 'నవతెలంగాణ'. వార్తలలో విశ్వసనీయతను పెంపొందిస్తున్న పత్రిక. సాహిత్య సాంస్కృతిక విషయాలలోనూ మార్కెట్ ధోరణులకు భిన్నంగా ప్రత్యామ్నాయ సంస్కృతి, పౌరస్పృహ, పౌర చైతన్యాలను పెంపొందిస్తున్న పత్రిక. తనకంటూ ఓ ప్రత్యేక ముద్రణ కలిగివున్న పత్రిక 'నవతెలంగాణ'. పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' సిబ్బంది, యాజమాన్యం, పాఠకులకు శుభాకాంక్షలు.

వాస్తవాలను వెలికితీసే పత్రిక నవతెలంగాణ..


మహిళ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

దేశంలో, రాష్ట్రంలో పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ అదే విధంగా మహిళలపై జరుగుతున్న లైంగిక, భౌతికదాడులపై ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ చైతన్యపరుస్తున్న నవతెలంగాణ దినపత్రికకి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజలకు అండగా నవతెలంగాణ

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి

మెడికల్ సూపరింటెండెంట్ ఎల్.కిరణ్ కుమార్



రాజకీయాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసేది నవ తెలంగాణ దినపత్రిక. ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారిని చైతన్యం చేసే విధంగా నవతెలంగాణ దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. వారందరికీ తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజా ఉద్యమ వేదిక..


ఏటుకూరి రామారావు, టిపిఆర్పిఏ పాలేరు డివిజన్ అధ్యక్షులు



ప్రజా చైతన్యం, ఉద్యమాలు, సమస్యల పరిష్కారమే అజెండాగా అనుదినం ప్రశ్నించే గొంతుకల, నిజాయితీగా, నిర్భయంగా వార్తలను ప్రచురిస్తూ, ఎన్నో ఆటుపోట్లు, నిర్బంధాలను సైతం ఎదుర్కొని పత్రికా రంగంలో అజేయంగా నిలిచిన నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా, ప్రజా సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా చూపించడం, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ, ఆర్థిక రంగాలకు సామాజిక మార్పులకు సంబంధించిన అనేక కథనాలను విశ్లేషణాత్మకంగా వివరిస్తూ ప్రజలను నిత్యం చైతన్యవంతం చేయడం అభినందనీయం. ప్రతి కుటుంబం నవతెలంగాణ దినపత్రికను సభ్యునిగా భావించేలా ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నది. కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, వద్ధులు, వితంతువులు, వికలాంగులు, నిరుద్యోగులు, ఉద్యోగులు అన్ని రంగాలకు, వర్గాలకు చెందిన ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నది. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కసారి పత్రికా యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

శ్రమైక జీవుల గుండె చప్పుడు... 'నవతెలంగాణ'

- సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మెన్ మహేశ్ కూసంపూడి



శ్రామిక పీడితజన గుండెచప్పుడు, ప్రజాగొంతుక, నిజాలను నిర్భయంగా తెలియజెప్పడంలో నవతెలంగాణ దినపత్రికది ఒక ప్రత్యేకత. కాలానుగుణంగా వస్తున్న మార్పులను తట్టుకుంటూ ఎంతో వ్యవ, ప్రయాసలను ఓర్చుకుంటూ ప్రజల పక్షాన నిర్భయంగా నవతెలంగాణ నిలుస్తుందనడంలో సందేహం లేదు. మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ముందుకు సాగుతూ ప్రజా గొంతుకల వేదికగా నవతెలంగాణ నిలవాలని, నిలుస్తుందని ఆకాంక్షిస్తున్నాను. వామపక్ష భావజాలంతో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవతెలంగాణ తన కథనాలను పాలకులకు వినిపిస్తోంది. 'నవ' వసంతాలు పూర్తిచేసుకొని 'దశమ' వసంతంలోకి అడుగిడిన నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ప్రజల గొంతుకగా వేదికనందిస్తున్న పత్రిక నవ తెలంగాణ

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



ప్రజా సమస్యలకు వేదికగా, ప్రజల గొంతుగా, నిలబడుతూ సమస్యల పరిష్కార దిశగా కథనాలను రాస్తూ ముందుకు వెళ్తున్న దినపత్రిక నవతెలంగాణ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పత్రికలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి, నవతెలంగాణ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు . మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకొని మంచి మంచి కథనాలతో ఇంకా ప్రజలకు దగ్గర అవ్వాలి. ప్రగతి వైపు మాత్రమే దృష్టి సారించాలి. ఉద్యమాలకు నవతెలంగాణ ఒక సైన్యంగా ప్రశ్నించే గొంతుగా నిలబడుతుంది.



భూమికోసం, భుక్తికోసం ప్రతిధ్వనించే ప్రజల గుండెచప్పుడు

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు

నవతెలంగాణ-సత్తుపల్లి



భూమికోసం, భుక్తికోసం పీడిత ప్రజల, శ్రామికజనుల గుండెచప్పుడును ప్రతిధ్వనించే దినపత్రిక 'నవతెలంగాణ'... ప్రతి అక్షరంలో నిబద్ధత పాటిస్తూ ప్రజలకు బాసటగా నవతెలంగాణ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. నిజాలను అందించడంలోనూ, పాలకవర్గాల వైఫల్యాలను ఎత్తిచూపడంలోనూ నవతెలంగాణ ప్రజాశక్తి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుంది. ఇదే ఒరవడితో ప్రజా సమస్యలపై తన కలాన్ని ఝులిపించి ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. అనుదినం జనస్వరంతో తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకొని పదో వసంతంలోకి అడుగిడిన నవ తెలంగాణకు పార్టీ సత్తుపల్లి శాఖనుంచి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

పాలకులు ఎవరైనా నవతెలంగాణ ప్రజల పక్షమే

ఆత్మ కమిటీ మాజీ ఛైర్మెన్ ముత్యాల వెంకటప్పారావు




పాలకులు ఎవరైనా నికార్సుగా ప్రజల పక్షాన నిలిచే ఏకైక దినపత్రిక నవ తెలంగాణ. మునుముందు నవతెలంగాణ ఎన్నో విజయాలు సాధించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలి.















శ్రామిక వర్గాన్ని చైతన్యవంతం చేసే పత్రిక నవతెలంగాణ

సీపీఐ (ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి



నవ తెలంగాణ దినపత్రిక ప్రధానంగా సమాజంలోని కార్మికులు, రైతులు, యువకులు, అట్టడుగు వర్గాలు, మహిళల గొంతుకగా పనిచేస్తూ పాలకవర్గాల విధానాల మూలంగా ఉత్పన్నం అవుతున్న సమస్యలను ప్రమాదాలను పసిగట్టి శ్రామిక ప్రజానీకానికి అందించి చైతన్య పరుస్తున్నది. కార్పోరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రజల అనుకూల విధానాలను వార్తల రూపంలో ప్రచారంలో పెడుతుంది. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత పదునుగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాము నవ తెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజా గొంతుక నవతెలంగాణ...

ఖమ్మంరూరల్ తహశీల్దార్ రాంప్రసాద్



నవతెలంగాణ దినపత్రిక ప్రజా గొంతుకలా ధ్వనిస్తుందని, సమస్యలను వెలికితీయడమే కాకుండా, పరిష్కారం చూపెడుతూ, ప్రజలను చైతన్యవంతం చేయడంలో అగ్రభాగాన ఉన్నది. ఈ పత్రిక మున్ముందు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

ప్రజల సమస్యలపై స్పందించి రాసే పత్రిక

ఇంచార్జి జిల్లా రవాణా శాఖ అధికారి వి.వెంకటరమణ



ప్రజల సమస్యలపై స్పందించి రాసేది నవతెలంగాణ. సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలక మైంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమా నతలపైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాం. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

నిజాలు నిర్భయంగా రాస్తున్నారు..

ఖమ్మంరూరల్ ఎస్ఐ పి.రామారావు



నిజాలు నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ 9 వసంతాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ పత్రిక మున్ముందు అనేక విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. నిజాలు అందించడంలో, మంచి వార్తలు రాయడంలో, ప్రజలను మేల్కొల్పడంలో, అవినీతినీ వెలికితీయడంలో నవతెలంగాణ అగ్రభాగాన ఉంటుంది. నవతెలంగాణ పత్రికకు, సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు.

సమాజ చైతన్యం కోసం 'నవతెలంగాణ'

ముప్వా శ్రీనివాసరావు, ప్రముఖ కవి, రచయిత



వార్తలు వ్యాపారం కోసం కాకుండా సమాజ చైతన్యం కోసం రాస్తోన్న తెలుగునాట ఏకైక పత్రిక 'నవతెలంగాణ'. ప్రతీ పత్రిక నిజంగా సమష్టి ఉద్యమకారునిగా పనిచేయాలి. ప్రజాశక్తి నుంచి మొదలు నేటి 'నవతెలంగాణ' వరకు ఉద్యమకారుని పాత్రను పోషిస్తున్నాయి. ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రతీ వార్త సమాజ చైతన్యం కోసం అన్నట్టుగా 'నవతెలంగాణ' వార్త కథనాలు అందిస్తోంది. ఈ పత్రికా ప్రస్థానం...అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న సంపాదకవర్గానికి, పాత్రికేయ మిత్రులు, ఇతర సిబ్బంది, పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేది దిక్సూచి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్




ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేది నవ తెలంగాణ పత్రిక. రాష్ట్రంలో అనేక పత్రికలు పనిచేస్తున్నాయి. వాటి వ్యాపారం, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి, వాటిలో నవ తెలంగాణ పత్రిక మాత్రం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యంగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేలా వార్తలు రాస్తూ ఉంది, నవ తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. నవ తెలంగాణ పత్రికలో పనిచేసే విలేకరులు, సిబ్బంది, పత్రిక యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రతి అక్షరం..ప్రజల పక్షం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్



నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజాగొంతుక వినిపిస్తూ, ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తున్న ప్రజాపత్రిక నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నేటి కలుషిత సమాజంలో పత్రికా రంగం చాలా ముఖ్యమైనదిగా మారింది. వార్తల్ని కూడా కలుషితం చేసి ప్రజలకు దూరం చేస్తున్న సందర్భంలో ప్రజల పక్షాన ఉంటూ, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళల సమస్యలను వారి గొంతుగా వినిపించడంతో పాటుగా సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు వ్యతిరేకంగా ఉంటూ, ముఖ్యంగా ప్రజా పోరాటాలకు అండగా ఉంటున్న పత్రిక నవ తెలంగాణ. నవతెలంగాణ పత్రికలో వస్తున్న ఆర్టికల్, ఎడిటోరియల్స్ నేటి సమాజానికి చాలా అవసరంగా ఉన్నాయి.ఈ కాలంలో ప్రజలకు అవసరమైన వ్యాసాలు అందిస్తున్న నవతెలంగాణకు అభినందనలు. ఇలానే ప్రజల పక్షాన ఉంటూ పత్రికారంగంలో రారాజుగా ముందుకు పోవాలని కోరుకుంటున్నాం.




















అనుదినం... జనస్వరం Advt Spl. Feature నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 15 గురువారం, ఆగష్టు 2024



వార్షిక పవిత్రోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన మహా దివ్య క్షేత్ర మైన స్వయంభు జమలాపురం క్షేత్రము నందు వార్షిక పవిత్రోత్సవములు బుధవారం నాడు ఘనంగా ప్రారం భించారు.తొలుత ప్రాతః కాలమున స్వామి వారికి పం చామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామి వాళ్లకు అమ్మ వార్లకు పట్టు వస్త్రములను ధరింపజేసి అంగరంగ వైభవంగా అలంకరించిన తద నంతరం భక్తులకు దర్శనం కల్పించారు.స్వామి వారి అనుజ్ఞ పొంది యాగశాల యందు పూజాదికములు ప్రారంభించారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన, ఋత్వికరణం, అఖండ జ్యోతి ప్రజ్వలన, మండపారధనల అనంతరం ప్రధాన కలశస్థాపన నిర్వహించారు. అగ్నిమధనం,హెూమక్రతువు నిర్వహించి పవిత్ర మాలలకు పుష్ప అధివాసం, ధాన్య అధివాసం, శయ్యాదివాసం నిర్వహించిన అనంతరం మహా నివేదన, నీరాజన మంత్ర పుష్పం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో కార్యనిర్వహణాధికారి జగన్‌మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ప్రధాన అర్చకలు శ్రీనివాస శర్మ, ఆలయ అర్చ కులు, వేద పారాయణదారులు వార్షిక పవిత్రోత్సవముల నిర్వహణకు సహకరిస్తున్న దాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పట్టణానికి చెందిన బృందావనం వెంకటసుబ్బారావు, ఆలయ సిబ్బంది, కృష్ణ ప్రసాద్, సోమయ్య, వేంకటేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

నేటి సీఎం సభకు తరలిరండి..

పాలేరు నియోజకవర్గ రైతు సోదరులకు మంత్రి పొంగులేటి పిలుపు...

నవతెలంగాణ -కూసుమంచి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా గురువారం రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతు సోదరుల రుణమాఫీ ప్రక్రియ మొదలు కానుంది. వైరా నియోజకవర్గం వేదికగా జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సీఎం సభకు పాలేరు నియోజకవర్గానికి చెందిన రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. రైతు సోదరులతో పాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి కోరారు.



'త్రివేణి'లో ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బుధవారం ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా వివిధ జాతీయ నాయకుల వేషధారణలో పాఠశాలకు వచ్చి ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి దేశభక్తి యుతులైన పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతమైన దేశభక్తి పరులైన పౌరులుగా ఎదగడానికి పాఠశాల పునాది వేస్తుందని, ఈ పనిలో త్రివేణి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసింహారావు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పెనుబల్లి

కాంగ్రెస్ మండల నాయకుడు పార్థసారథిపురానికి చెందిన మందపాటి నరసింహారెడ్డి మాతృమూర్తి లక్ష్మీకాంతమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ దశదినకర్మకు హాజరై నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మీకాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ పైప్‌లైన్ సామాగ్రి వితరణ

నవతెలంగాణ-కల్లూరు

ఎర్రబోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు రేపాకుల రామకృష్ణ పదివేల రూపాయలు విద్యుత్ మోటార్ పైప్‌లైన్ నిర్మాణ సామాగ్రిని పాఠశాలకు బుధవారం వితరణగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్‌కు అందజేశారు. విద్యార్థులు మంచినీటి సమస్య కోసం ఇబ్బంది పడుతున్న సంగతి తెలుసుకొని చేయూత ఇవ్వటానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఫోట్రు అర్జున్‌రావు, బత్తుల రాము, కాకర్ల కృష్ణ, చీకటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సైదులుపాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

నవతెలంగాణ-తల్లాడ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తల్లాడ ఎస్బీఐ బ్రాంచ్‌లో స్వాతంత్ర్య సమరయోధులను బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఫణి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కే.రవీంద్ర, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ధారా విష్ణు, మోహన్‌రావు, బ్యాంకు సిబ్బంది, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.మస్తాన్

నవతెలంగాణ-ఖమ్మం

పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.మస్తాన్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16,17,18, తేదీలలో సిద్దిపేటలో జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, హాస్టల్స్ విద్యార్థులు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. ఈ నెల 15 న సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన చేయబోతున్నారని, తక్షణమే విద్యారంగ సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించని యెడల పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు గాంధీ, డిగ్రీ కళాశాల కమిటీ నాయకులు సాయి, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'నవో'త్సవం

(మొదటిపేజీ తరవాయి)

విద్యారంగ సమస్యలను వెలికితీసింది. ప్రజలకందుతున్న వైద్యంలో లోపాలు, పింఛన్‌లలో జాప్యాన్ని ప్రశ్నించింది. ఉపాధికూలీలకు అండగా నిలిచింది. అభివృద్ధి, సంక్షేమపరంగా ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, మౌలిక వసతులపై అనేక కథనాలను రాసింది. వివిధ పథకాలు, అభివృద్ధి పనుల్లో లోపాలను ఏకరువు పెట్టింది. ఈ వర్గం...ఆవర్గమని వివక్ష చూపకుండా ప్రజలకు ఏ సమస్య ఉన్నా నవతెలంగాణ కదనాల్లో ప్రస్ఫుటమైంది. భూ ఆక్రమణలు, విద్యుత్ సమస్యలు, ధరణి ఇక్కట్లు, పారిశుధ్య లోపాలు, రోడ్ల నిర్వహణలో లోటుపాట్లు, నీటిపారుదల వ్యవస్థ, తాగునీటి కటకట, పట్టణ, గ్రామీణ సమస్యలు, ఏజెన్సీ ప్రజల వ్యథలు, నదీ పరీవాహక ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులు, ప్రజల సంస్కృతి, జీవన రీతులు, సామాజిక సమస్యలపై నవతెలంగాణ కథనాలు అందించింది.

అవినీతి, అక్రమాలు..ఆక్రమణలపై...

ప్రభుత్వరంగ సంస్థల్లో నెలకొన్న అవినీతి అక్రమాలపై అనేక కథనాలు నవతెలంగాణలో ప్రచురితమయ్యాయి. ముఖ్యంగా వైద్యఆరోగ్యశాఖలోని నకిలీ సర్టిఫికెట్లతో విధులు, నిధుల దుర్వినియోగం, అక్రమ పదోన్నతులు, బదిలీలు ఇలాంటివెన్నో కథనాలను 'నవతెలంగాణ' ప్రచురించింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం, అధికారులు విజిలెన్స్ విచారణ నిర్వహిస్తున్నారు. అనేక చోట్ల ప్రభుత్వ స్థలాల దురాక్రమణలపై కథనాలు రాసిన ఫలితంగా బాధితులకు న్యాయం జరిగిన ఉదంతాలు ఉన్నాయి. కొందరు పెద్దలు పేదలు, రైతుల భూములకు వెళ్లే దారులు లేకుండా...పొలాలకు నీళ్లు రాకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడంపైనా పత్రికలో వచ్చిన కథనాలతో యంత్రాంగం కదిలి చర్యలు తీసుకుంది. ఇవి మచ్చుకు మాత్రమే ఇంకా అనేక అక్రమాలను వెలికి తీయడంలో 'నవతెలంగాణ' ముందుంది.

ఉద్యమాలకు అండగా...

సమస్యలపై ఉద్యమాలు చేసే వర్గాలకు అండగా నవతెలంగాణ నిలిచింది. గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధితులు, రైల్వే ప్రాజెక్టుల నిర్వాసితులు, ప్రజలకు అసౌకర్యం కలిగించే రీతిలో నిర్మాణాలు, ధరణి సంబంధిత సమస్యలపై రైతుల ఉద్యమాలు, పోడు రైతుల పోరాటాలు, పంచాయతీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, బగ్గు గనుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలకు అండగా 'నవతెలంగాణ' నిలిచింది. ప్రజాపోరాటాల లక్ష్యం నెరవేర్చడంలో నవతెలంగాణ తనవంతు పాత్ర పోషించింది. ప్రజా కోణంలోనే రాజకీయ విశ్లేషణలు సైతం చేసి ఆకట్టుకుంది. ఎన్నికల విశ్లేషణలు, వివిధ పార్టీల వ్యూహాలు...విధానాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తకథనాలను అందించింది 'నవతెలంగాణ' అనుదినం జనస్వరమై వర్ధిల్లుతోంది.

లంకపల్లిలో వైద్య శిబిరం

నవతెలంగాణ-పెనుబల్లి



మండలంలోని లంకపల్లి గ్రామంలో పలువురికి జ్వరంతో మరణాలు నమోదు కావడంతో బుధవారం లంక సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంల, ఆశలు ఇంటింటా ప్రోగ్రాం నిర్వహించి జ్వర బాధితులను సర్వే చేశారు. అనారోగ్యంతో ఉన్న 62 మందికి వైద్య చికిత్సలందించి 26 మందికి రక్త నమూనాలు సేకరించి లేబరేటరీకి పంపారు. జ్వరంతో ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి చికిత్సలు అందించినారు. పంచాయతి సెక్రెటరీ, నీరు నిల్వ ఉన్న గుంతలలలో ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది. లంకపల్లిలో ఉన్న ప్రవేటు రక్త పరీక్ష కేంద్రంను ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్‌ను సందర్శించి వారిని అర్హతకు మించి చికిత్స చెయ్యవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిరణ్, సుగుణ దేవి, నాగేశ్వరరావు, బాషిర్ రుద్దిన్, నిర్మల, వికీతా, హెల్త్ అసిస్టెంట్ రవి, కరీమ్, నాగశేషమ్మ, నాగమణి, రమాదేవి, నాగమణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 15 గురువారం, ఆగష్టు 2024

ప్రజా గొంతుక నవ తెలంగాణ



కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

ప్రజా, సామాజిక అంశాలపై నిరంతరం ఎలుగెత్తి చాటుతూ ప్రజల పక్షం నిలబడుతున్న ఏకైక పత్రికగా అణగారిన వర్గాలకు భరోసాగా, నిరంతరం ప్రజలను చైతన్యపరుస్తూ అభివృద్ధికర ఆలోచనను రేకెత్తించే పత్రికగా నవతెలంగాణ పత్రిక ఉండటం ఎంతో అభినందనీయం. వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

నవ సమాజం నిర్మాణం కోసం పత్రిక కృషి

భూక్యా వీరభద్రం, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



ప్రజల పక్షాన అన్ని సామాజిక వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అండగా నిలుస్తుంది నవతెలంగాణ. ప్రజా పోరాటాలు ప్రతిబింబించే విధంగా సమాచారం సేకరించి ప్రజలకు అందిస్తున్నది నవతెలంగాణ. ఆకలి, దోపిడీ, దౌర్జన్యాలు, అణిచివేతలు, అసమానతలు లేని నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు అండగా నిలబడుదాం. 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ సిబ్బందికి, యాజమాన్యానికి శుభాకాంక్షలు.

నిఖార్సయిన వార్తలకు నిదర్శనం"నవతెలంగాణ".



ముదిగొండ ఎస్సై గజ్జెల నరేష్

ప్రజా సమస్యలను వెలికితీయటంలో నవతెలంగాణ దినపత్రిక ముందు వరుసలో ఉంది. అనుదినం, జనస్వరంతో మరింతగా ముందుకు వెళ్లాలని, జన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నవ తెలంగాణ పయనించాలని, అనునిత్యం ఇదే వరవడిని కొనసాగించాలని నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు ఎస్సై తెలిపారు.



బాధితులకు అండగా..

ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్

బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం అండగా నిలుస్తున్న నవతెలంగాణ దినపత్రిక 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా పత్రిక ఉద్యోగులకు, సిబ్బందికి, విలేకరులకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

అధికారం, సంపద కేంద్రీకృతం కారాదు?..

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నాం. ప్రజాస్వామ్య పాలనలో నేడు అభివృద్ధి జరిగిందనే మాట ఏ మేరకు నిజమో.. ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనేది కూడా అంతే వాస్తవం. మన తరువాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే వేగంగా దూసుకు పోతున్నాయి. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన అంగాలైన 1.చట్టసభలు, 2.కార్య నిర్వాహక వర్గం, 3.న్యాయశాఖ, 4.మీడియా స్వేచ్ఛ. ఇవి నిరంతరం ప్రజా శ్రేయస్సునే కాంక్షించాల్సి ఉంది. అంతే కాదు రాజ్యాంగ బద్ధమైన పాలన అందించాల్సి ఉంది. ఆ మేరకు జరుగుతుందా అంటే? లేదు. మన దేశంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు చేసే వ్యయంపై విశ్వసనీయత చాలా తక్కువగా ఉంటుంది. పౌరుల అభివృద్ధి(సేవ)లో భాగంగా అమలు చేసే పథకాలు క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు చేరని కారణంగా జాతి సంపద పక్కదారి పట్టడంతో ఇటు లబ్ధిదారులకు, అటు జాతి సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దేశ సంపద కొద్ది మంది సంపన్నుల వద్ద కేంద్రీకృతమౌతుంది. మన దేశ ఆర్థిక కార్యకలాపాలలో, పరిపాలనలో పారదర్శకత, మానవీయత లేమి, హామీల అమలులో వైఫల్యాలు, విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేయడం, అవినీతి, బంధుప్రీతి పెరిగిపోతోంది. భారతదేశం ఒకవైపు వేగంగా అభివద్ధి చెందుతుందని చెప్తున్నా, ఇంకోవైపు నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతల సమస్య తీవ్రంగా వెంటాడుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన జనాభా మెరుగైన జీవనం గడుపుతున్నారు.. మరో 50 శాతం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో నివసించే వారికి ప్రభుత్వాల సాయం అవసరం అవుతుంది. ఈ కారణం చూపుతూ దేశ రాజకీయాలు సంక్షేమ కార్యక్రమాల చుట్టూ తిరుగుతున్నాయి. ఏ పార్టీ ఎన్ని ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రకటిస్తుందా! అని చూసే పరిస్థితి నెలకొని ఉంది. ఇది ఓటు బ్యాంకుగా మారడమే దురదృష్టకరం. ఇది రాజకీయ పార్టీలకు ఆయుధంగా మారింది. సరళీకరణ తర్వాత పెట్టుబడి సామర్థ్యం, విద్య ఉన్నవారిలో అభివృద్ధి పెరిగింది. అయితే వృద్ధిలో భాగస్వాములు కాలేకపోతున్న వారికి సరైన జీవితం ఇవ్వాలి. ఇది వారి పురోగతికి దేశ పురోగతికి ఉపయోగపడుతుంది. ఇది జరగాలంటే మంచి విద్య, ఆరోగ్యం లాంటి ప్రాథమిక సేవలు సక్రమంగా అందేలా చూడవలసి ఉంది. మరోవైపు సంక్షేమ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం నాణ్యమైన ఉద్యోగాలు కల్పించలేకపోవడం జరుగుతుంది. విద్య, వైద్యం, పౌష్టికాహార లోపం, ప్రజా భద్రత, న్యాయం, సామాజిక రక్షణ, ఉద్యోగుల నైపుణ్యం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ప్రధానమైన విద్య, వైద్యం, ప్రజా భద్రత సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. విద్యకు ఏటా జిడిపిలో సుమారు మూడు శాతం వరకు ఖర్చు చేస్తున్నాయి. ప్రథమ్ సర్వే లాంటివి రెండు దశాబ్దాలుగా చెప్తున్నది ఏమిటంటే? గ్రామీణ ప్రాంతాల్లో ఐదో తరగతి పూర్తి చేసిన వారిలో సగం మంది పిల్లలు రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేక పోతున్నారు. దీన్ని అధిగమించేలా ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయ, వృత్తి విద్యల వరకు అన్ని స్థాయిల్లో నాణ్యత, నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంచాల్సి ఉంది. ఉపాధ్యాయుల జీతాలు పెంచడం వల్ల విద్యార్థుల్లో లెర్నింగ్ స్కిల్ మెరుగుపడదు. టీచర్ల పనితీరు ఆధారంగా మూడు నుంచి ఐదు శాతం అదనపు చెల్లింపుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఎలాంటి షరతులు లేకుండా జీతాలు పెంచడం కంటే! ఇలా చేయడం చాలా మంచిది. అలాగే బాల్యం నుండే పౌష్టికాహార లోపంతో ఉండే పిల్లల సంఖ్య మరే దేశంతో పోల్చినా భారతదేశంలో ఎక్కువగానే ఉంది. మరోపక్క ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత మంది సిబ్బంది లేరు. సిబ్బంది తరుచు గైర్హాజరుతో 70 శాతం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారి అత్తెసరు సంపద ఆవిరైపోతుంది. నాణ్యమైన సౌకర్యాలతో విద్య, వైద్యం ప్రభుత్వాలే ఉచితంగా అందరికీ అందించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక పురోభివృద్ధిలో పాలు పంచుకుంటారు. ప్రభుత్వ నిర్వహణ పరంగా పారదర్శకత, విశ్వసనీయత ప్రజా ప్రయోజనాలే సత్య నిష్టగా అన్ని స్థాయిలోనూ మార్పు జరగాలి. రాష్ట్రాలు, కేంద్రం ఈ విషయంలో ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగాలి. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తూ ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పాలన సాగాలి. వారికి ప్రజలే రక్షణ కవచంగా నిలుస్తారు.

– మేకిరి దామోదర్, సోషల్ ఎనలిస్ట్,
ఫోన్: 9573666650

ఆగష్టు 15 నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడమా ! ఆవిష్కరించడమా ?

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశం 1947 ఆగష్టు 15 నాడు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని పొందింది.ప్రతి సంవత్సరం ఆగష్టు 15 నాడు బ్రిటిష్ పాలన నుండి మన దేశం స్వాతంత్ర్యం పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు.తర్వాత వివిధ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఆగష్టు 15 నాడు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మన దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధాన మంత్రి, రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు రాష్ట్రాల రాజధానులలో తెలంగాణ రాష్ట్రంలో గోల్కొండ కోటలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మువ్వెన్నెల జెండా ఎగురవేయడం జరుగుతుంది. భారత రత్న డాక్టర్.బి.ఆర్.అంభేద్కర్ చే రచింపబడిన రాజ్యాంగం 26 జనవరి 1950 నాడు అమలు లోకి వచ్చింది.ప్రతి సంవత్సరం జనవరి 26 నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.జనవరి 26 నాడు జెండా పై భాగాన కట్టి పైకి లాగకుండా విప్పుతారు.దీనినే ఆవిష్కరించడం అంటారు.మన దేశ రాజధాని ఢిల్లీలోని రాజ్ పథ్ లో రాష్ట్రపతి వివిధ రాష్ట్రాల రాజధానులలో ఆ రాష్ట్రాల గవర్నర్లు మన తెలంగాణ రాష్ట్రంలో సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా ఈ నాటి విద్యార్థులకు, యువతరానికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రాధాన్యత తెలియజేయాల్సిన అవసరం, ఆవశ్యకత తల్లిదండ్రులపై, ఉపాధ్యాయులపై, స్వచ్ఛంద సంస్థలపై, పత్రిక యాజమాన్యం పై ఎంతైనా ఉంది. ఈ రోజులలో బుక్ కల్చర్ పోయి లుక్ కల్చర్ రావడం, ఆంగ్ల వ్యామోహం పెరగడం, కంప్యూటరీకరణ వలన స్వాతంత్ర్య దినోత్సవ, రిపబ్లిక్ దినోత్సవ (గణతంత్ర దినోత్సవ) ప్రాధాన్యత తెలియడం లేదు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని, గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని జాతీయ పర్వదినాలుగా, జాతీయ పండుగలుగా జరుపుకోకుండా సెలవుదినాలుగా గడిపేయడం ఆందోళన కరమైన విషయం. స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవ వేడుకల సందర్భంగా ఎగరవేసే త్రివర్ణ పతాకాన్ని మన తెలుగు రాష్ట్రాలకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించడం మన దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాలకు ఎంతో గర్వకారణం.ప్రతిజ్ఞ తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన పైడిమర్రి సుబ్బారావు రాయడం ఎంతో గర్వకారణం.అభినందనీయం

మన దేశం రెండు వందల సంవత్సరాలు బ్రిటిష్ పాలకుల పాలనలో మగ్గిన తరువాత అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, బలిదానాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించగలిగాము.గాంధీ, నెహ్రూ లాంటి శాంతి యోధులు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) లాంటి విప్లవ యోధులు, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీర వనితలు ఎంతో మంది తమ ప్రాణాలను, ఆస్తులను, అంతస్తులను, భవిష్యత్తును లెక్కచేయకుండా వివిధ పద్ధతుల్లో ముఖ్యంగా శాంతి, అహింస, విప్లవ పద్ధతుల్లో వీరోచితంగా, విరామం లేకుండా తుపాకీ గుళ్ళకు, లాఠీ దెబ్బలకు, జైలు శిక్షలకు భయపడకుండా ప్రాణాలను తృణప్రాయంగా భావించి చేసిన పోరాటాలు, ఉద్యమాల ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం.

ఈనాటి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేసి విదేశాలకు వెళ్లి డాలర్ లోకంలో విహంగ వీక్షణ చేయడం తప్ప దేశభక్తి, దేశం పట్ల గౌరవం, దేశం పట్ల ప్రేమ, ఆప్యాయత, అనురాగం, ఆత్మీయత, అభిమానం, అనుబంధం లేకపోవడం విచారించదగిన విషయం. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన మన దేశంలో చదివి విదేశాల్లో ఉన్నత చదువుల కోసమని వెళ్లి అక్కడే ఉద్యోగాలు చేస్తూ డాలర్ లు సంపాదించడమే తమ జీవిత ధ్యేయంగా లక్ష్యంగా భావిస్తున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి మన దేశ గొప్పదనాన్ని మన దేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాల గురించి తెలియజేయకపోవడం చిన్నప్పటి నుండి కాన్వెంట్ చదువులంటూ జేఈఈ మెయిన్స్, ఐఐటీ, సాఫ్ట్ వేర్ అంటూ మన దేశ స్వాతంత్ర్యం సిద్ధించడానికి స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాలను చెప్పడం లేదు...స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీ, పురుషులు, కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, భాష బేధాలు లేకుండా తమ విద్యను, జీవితాలను త్యాగం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి దేశభక్తి సినిమాలను సినిమా థియేటర్లలో ప్రదర్శింపజేసి ఉచితంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుమతించాలి.దేశభక్తిని పెంపొందించే గేయాలు, పాటలు, నాటకాలు, ఏకపాత్రాభినయాలు, నాటిక లలో పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ఇచ్చి ప్రోత్సాహించాలి. స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించడం, స్వాతంత్ర్య సమర యోధుల ఇంటర్వ్యూ లను విద్యార్థుల చేత చదివించడం, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా వారికి చూపించి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి కషి చేయాలి. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, కళాశాలల్లో, విద్యాసంస్థల్లో కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేయాలనే నిబంధనలు అమలులో ఉన్నాయి. కొన్ని ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు స్వాతంత్ర్య దినోత్సవం నాడు సెలవు దినంగా ప్రకటిస్తున్నారు. కొన్ని విద్యా సంస్థలు జాతీయ పతాకావిష్కరణ చేసి ఎలాంటి ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకుండా వెళ్లి పోతున్నారు. అలాంటి విద్యా సంస్థలపై కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకొని విద్యా సంస్థల అనుమతులు రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా త్రివర్ణ పతాకాలు, త్రివర్ణ జెండాలు, త్రివర్ణ బెలున్లు, త్రివర్ణ రిబ్బన్ లు, త్రివర్ణ కాగితాలతో స్వాతంత్ర్య సమరయోధుల ఫొటోలతో మార్కెట్లన్ని కళకళలాడుతున్నవి. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు అందరూ పాల్గొంటున్నారు. ఎన్నికలు లేకుంటే జాతీయ పతాకావిష్కరణ చేయడం లేదు.తెలంగాణ లో త్వరలో స్థానిక ఎన్నికలు ఉన్నందున అన్ని పార్టీల నాయకులు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు.

గతంలో చౌరస్తాలలో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలలో దేశభక్తి గీతాలు మైకులలో వినబడి దేశభక్తి నరనరాన కన్పించేది.ప్రస్తుత పరిస్థితులలో సినిమా పాటలు, ప్రయివేటు పాటలను మైకులలో వినిపిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక నాయకులు విద్యార్థులలో, ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి కషి చేయాలి. దేశభక్తి పట్ల అవగాహన పెంపొందించాలి.స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, బలిదానాలను వీరత్వాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరం ఆవశ్యకత బాధ్యత ఎంతైనా ఉంది.ఆగష్టు 14 అర్ధరాత్రి బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని వదిలి వెళ్లి పోయారు.ఆగష్టు 15 నాడు భారతదేశం స్వేచ్ఛ, స్వాతంత్ర్య దేశంగా మారింది.1947 ఆగష్టు 15 నుండి నేటి వరకు 78 సంవత్సరాల నుండి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, భాష, స్త్రీ, పురుష భేదం లేకుండా ప్రపంచం లో భారతీయులు ఎక్కడ ఉన్నా జాతీయ పర్వదినం (పండుగ దినం) గా జరుపుకుంటున్నాము.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
-9290826988

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | 15 గురువారం, ఆగష్టు 2024

శ్రామికవర్గ పక్షపాతి 'నవతెలంగాణ'

రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



ప్రజాశక్తి నుంచి ఆవిర్భవించి 'నవతెలంగాణ'గా రూపాంతరం చెందిన ఈ దినపత్రిక శ్రామిక వర్గ పక్షపాతిగా ఉంటోంది. నిరంతరం ప్రజా సమస్యలపై విశ్లేషణాత్మక వార్త కథనాలను అందించడంలో ముందుంటోంది. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచే ఈ పత్రిక...ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమానికి కూడా పెద్ద పీట వేస్తోంది. వ్యవస్థలోని లోపాలను తనదైన శైలిలో చూపించే 'నవతెలంగాణ' దినపత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ దానిలోని పాత్రికేయ మిత్రులు, సిబ్బంది, పాఠకులు, యాజమాన్యానికి శుభాకాంక్షలు. దీంతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

ప్రజాకోణంలోనే ప్రతీ వార్త



మువ్వా విజయబాబు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్

నవతెలంగాణలో ప్రచురితమయ్యే ప్రతీ వార్త ప్రజాకోణంలోనే ఉంటోంది. ప్రజల సమస్యలను అనునిత్యం వెలికి తీస్తోంది. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ముందుంటోంది. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య ఓ వారధిలా పనిచేస్తోంది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో తనవంతు పాత్ర పోషిస్తోంది. ప్రజా బాగోగులే లక్ష్యంగా పనిచేస్తున్న అతి కొద్ది పత్రికల్లో ఇదీ ఒకటిగా ఉంటోంది. ఈ సంస్థలో పనిచేస్తున్న విలేకరులు, సిబ్బంది, యాజమాన్యానికి 9వ వార్షికోత్సవ వేళ శుభాకాంక్షలు. ఈ పత్రిక మరింతగా ముందుకు సాగాలని నా ప్రగాఢ ఆకాంక్ష.



పీడిత ప్రజల గొంతుక..

'అనుదినం-జనస్వరంతో..'నవతెలంగాణ'

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



నవతెలంగాణ-సత్తుపల్లి

అనుదినం జనస్వరంగా పీడిత ప్రజాగొంతుకగా 'నవతెలంగాణ' దినపత్రిక విరాజిల్లుతోంది. పీడిత, తాడిత ప్రజల పక్షపాతిగా నవతెలంగాణ పత్రిక తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. స్వాతంత్ర్య సంగ్రామం జరుగుతున్న రోజుల్లోనే ప్రజలకు మరింత వెన్నుదన్నుగా నిలిచేందుకు నిస్వార్థ ప్రజా నాయకుల మదినుంచి ప్రజాశక్తిగా (వారపత్రిక) ఉద్భవించి, జనక్షేత్రం నుంచి తన స్వరాన్ని వినిపించింది. బ్రిటీష్ పాలకులు కన్నెర్రతో నిషేధానికి గురైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగాక ప్రజాశక్తి వారసత్వంతో 'నవతెలంగాణ'గా ఆవిర్భవించింది. వామపక్ష భావజాలంతో ప్రజా సమస్యలపై నిరంతరోద్యమాన్ని తన కలం ద్వారా ప్రజల పక్షాన నవతెలంగాణ ప్రతిబింబిస్తోంది. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన పాత్రికేయగణంతో నవతెలంగాణ ప్రజల్లో మమేకమైంది. 9వసంతాలు పూర్తిచేసుకొని 10వ వసంతంలోకి అడుగిడుతున్న నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి వార్షికోత్సవ నా శుభాకాంక్షలు...

ప్రజా సమస్యలను చాటిచెప్పడంలో దమ్మున్న పత్రిక 'నవతెలంగాణ'

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



నవతెలంగాణ-సత్తుపల్లి

నిజాలను నిర్భయంగా, ప్రజా సమస్యలను చాటిచెప్పడంలో గుండె ధైర్యమున్న దమ్మున్న పత్రిక నవతెలంగాణ.. ప్రజా సమస్యలను మూలాల నుంచి వెలికితీసి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నవతెలంగాణ పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయం. ప్రజాశక్తి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని నవతెలంగాణ దినపత్రికగా తన ప్రస్థానాన్ని రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తోంది. నవతెలంగాణ కలం నుంచి వాలుజారే ప్రతి పదం అక్షరసత్యం. ప్రజా గొంతుకగా అనుదినం జనస్వరంతో నవతెలంగాణ మున్ముందు మరింతంగా అభివృద్ధి చెందుతూ ప్రజల గుండెల్లో తన స్థానాన్ని పదిల పర్చుకుంటుందని ఆశిద్దాం. నవతెలంగాణగా ఆవిర్భవించి 9వసంతాలు పూర్తి చేసుకొని 10వ వసంతంలోకి అడుగిడిన నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

పేదల పక్షపాతి నవతెలంగాణ

మోర శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సంఘం ఖమ్మంరూరల్ మండల అధ్యక్షుడు



నవతెలంగాణ పేదల పక్షపాతిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.



